దయచూడుమయా తిరుమలనిలయా
భక్తులమొఱవిని పాలింపుమయా

౧. ఏతావునుండైన నీకొండచేరేము
ముడుపులు తెచ్చేము కన్నతండ్రీనీకై
అజ్ఞానులము మా అపరాధములసైచి
ఆదుకోవేలయ్యా ఏడుకొండలవాడ

౨. ఇలవైకుంఠము తిరుపతికొండ
నిత్యకల్యాణముల నిలయము నీకొండ
ఆకొండపై నీవు అలమేలుమంగతో
ఆనందములతేలి నను మఱచినావా

౩. పిలచినపలికే దైవమునీవని
కలియుగమందున ఘనతగాంచితివి
చల్లనిస్వామి శ్రీవేంకటేశ
మొఱవినవేలయ్యా శ్రీ శ్రీనివాస